# బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

- స్వరాష్ట్రంలో అన్ని వర్గాలకూ అందిన సంక్షేమ ఫలాలు
- కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే అభివృద్ధికి దూరం
- రాష్ట్ర అటవీ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- పొన్కల్ నూతన మండల ఏర్పాటుతో 10 గ్రామాల ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ



మామడ : బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి అల్లోల

మామడ, అక్టోబర్ 20 : వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని రాష్ట్ర అటవీ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. పొన్కల్‌ను నూతన మండలంగా ఏర్పాటు చేసిన సందర్భంగా ఆ మండల పరిధిలో వచ్చే 10 గ్రామాల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి కృతజ్ఞత సభను మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పొన్కల్ మండల పరిధి ప్రారంభమైన బండల్ ఖానాపూర్ నుంచి వందలాది ద్విచక్ర వాహనలతో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా పొన్కల్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వర ఆలయానికి చేరుకున్న మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. మండల ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి అల్లోలను వారు సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 10 గ్రామాల ప్రజల కోరిక మేరకు పొన్కల్ మండలంగా ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే పొన్కల్ మండల అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పేద ప్రజల సంక్షేమానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భూమేశ్వర్, డీసీసీబీ డైరెక్టర్ హరీశ్‌కుమార్, మాజీ డీసీసీబీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ లింగారెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ గంగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌గౌడ్, బీఆర్‌ఎస్ మాజీ మండల కన్వీనర్ నవీన్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ మండల నాయకులు, జేఏసీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరికలు..

మండలంలోని పొన్కల్ గ్రామానికి చెందిన 50 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువకులు మంత్రి అల్లోల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి తెలిపారు.

### ఐదేండ్లు సేవకుడిగా పనిచేస్తా..

దిలావర్‌పూర్, అక్టోబర్ 20 : ఎన్నికలు రాగానే ఆగం ఆగం కావద్దు...ఈ 40 రోజులు మీరు కష్టపడి పని చేస్తే ఐదేండ్లు మీ సేవకుడిగా పనిచేస్తానని నిర్మల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిర్గాపూర్‌లోని రుక్మారెడ్డి గార్డెన్‌లో ఉమ్మడి దిలావర్‌పూర్ మండల కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. అంతకు ముందు దిలావర్‌పూర్ గ్రామంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారితో కలిసి బైక్ ర్యాలీ తీశారు. అక్కడి నుంచి సిర్గాపూర్‌కు చేరుకున్న ఆయనకు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.అనంతరం వివిధ పార్టీలకు చెందిన దాదాపు 500 మందికి పైగా కార్యకర్తలు మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కొమ్ముల చిన్న దేవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి రంజిత్‌రెడ్డి, బన్సపల్లీ సహకార సంఘం చైర్మన్ పీవీ రమణరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు డాక్టర్ సుభాష్‌రావు, రైతుబంధుసమితి మండలాధ్యక్షుడు కోడే రాజేశ్వర్, గంగారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు బాబురావు, ఒడ్నం కృష్ణ, పాల్దే అనిల్, పాల్దె శ్రీనివాస్, గంగారెడ్డి, కోండ్రు రమేశ్, తిరుపతిరెడ్డి కదిలి కాల్వ ఆలయాల చైర్మన్లు వెంకట్‌రావు, పూజారం మహేశ్, కాల్వ నర్సారెడ్డి, దనేరవి, సప్పుల రవి, కోడే నవీన్, సజ్జు, రషీద్, అన్వర్‌ఖాన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోసగాళ్ల మాటలు నమ్మొద్దు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న
- బేలలో బైక్ ర్యాలీ



ఎదులాపురం : పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

బేల, అక్టోబర్ 20 : ఎన్నికల వేళ గ్రామాల్లోకి మోసగాళ్లు వస్తున్నారని, వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న కోరారు. మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈ సందర్భంగా సిర్సన్న గ్రామం నుంచి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీగా బయలుదేరి సదల్‌పూర్‌లోని బైరాందేవ్, మహాదేవ్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలకేంద్రంలోని కుమ్రం భీం, అంబేద్కర్, ఐలమ్మ, శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలకేంద్రంలోని గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా మళ్లీ తనను గెలిపిస్తే మరో ఐదేళ్ల పాటు మీ పాలేరుగా పని చేస్తానని హామీనిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కల్యాం ప్రమోద్ రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గంభీర్‌ఠాక్రే, బీఆర్‌ఎస్ నాయకులు జక్కుల మధూకర్, సతీశ్‌పవార్, త న్వీర్‌ఖాన్, దేవన్న, వట్టిపెల్లి ఇంద్రశేకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షుడు , కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

### భోరజ్‌లో ఎమ్మెల్యే మాటామంతి

జైనథ్, అక్టోబర్ 20 : ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న శుక్రవారం బేల మండలంలో ఎన్నికల ప్రచారానికి వెళ్తుండగా జైనథ్ మండలంలోని భోరజ్‌లో గల ఓ టీ స్టాల్ వద్ద ఆగి చాయ్ తాగాడు. అక్కడే ఉన్న ప్రజలను ఆప్యాయంగా పలుకరించారు. సోయా పంట దిగుబడిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఎస్.లింగారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ యాసం నర్సింగ్‌రావ్, కిష్టారెడ్డి, పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిన 200 మంది

ఎదులాపురం,అక్టోబర్ 20 : జిల్లాకేంద్రంలోని మానవ హక్కుల సంఘం సభ్యుడు రాజ్‌సిద్ధర్ మానవసేవ మధవ సేవ సభ్యుడు కే రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జోగు రామన్న సమక్షంలో 200 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, పట్టణాధ్యక్షుడు అలాల్ అజయ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యసం నర్సింగ్‌రావు, వార్డు కౌన్సిలర్ భరత్ కుమార్, పట్టణ కార్యదర్శి కరుణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సుల్తన్ పర్వీనా, పట్టణ కార్యదర్శి అష్రఫ్, అధికార ప్రతినిధి గంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఇజ్జగిరి నారాయణ, బీసీ పట్టణాధ్యక్షుడు దాసరి రమేశ్, పట్టణ ఉపాధ్యక్షుడు దివిటి రాజు, నాయకులు మిషు, ధమ్మపాల్, సృజన్ రెడ్డి, కేఆర్కే వార్డు అధ్యక్షుడు ఆశన్న, పార్టీలో చేరిన వారిలో మహేశ్, కిరణ్, రవికుమార్, అనిల్, అజయ్, సంతోష్, నగేశ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా

- ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్

కడెం, అక్టోబర్ 20 : ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్ అన్నారు. సారంగాపూర్, మద్దిపడగ గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దుర్గామాతా మండపాల వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేపట్టారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధితో పల్లెల రూపురేఖలు మారాయని, బీఆర్‌ఎస్ మూడోసారి అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు. సారంగపూర్‌తో పాటు, ఈ ప్రాంతాలకు చెందిన సదర్మాట్ కాలువ మరమ్మతులు, రెండు పంటలకు సాగునీటిని అందించేలా కృషి చేస్తామని, రానున్న రోజుల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. జడ్పీటీసీ పురపాటి శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు నల్ల జీవన్‌రెడ్డి, నాయకులు కోల శ్రీనివాస్, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, స్థానిక నాయకులు ఉన్నారు.



భైంసా : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్

# బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్
- ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డితో కలిసి భైంసాలో కార్యకర్తలతో సమావేశం

భైంసా, అక్టోబర్ 20 : బీఆర్‌ఎస్ ముథోల్ అభ్యర్థి విఠల్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ సూచించారు. ఎమ్మెల్యేతో కలిసి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మండల కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి ప్రభుత్వాల హయాంలో వందల్లో పింఛన్ వస్తే నేడు వేలల్లో వస్తుందన్నారు. అలాగే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో నిరుపేద ఆడబిడ్డల తల్లిదండ్రులకు అండగా ఉంటున్నారని చెప్పారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలని సూచించారు.

### సేవకుడిగా పనిచేస్తా : ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

ఈ ఎన్నికల్లో తనను మళ్లీ గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు, ప్రజల బాధలు ఎలా ఉండేవో నేటి తరానికి వివరించాలన్నారు. అలాగే తెలంగాణ వచ్చాక అభివృద్ధి, రాకముందు పరిస్థితులను ప్రతి ఒక్కరికీ వివరించాలని సూచించారు. సీఎం కేసీఆర్ సహకారంతోనే పుష్కలంగా నిధులు తెచ్చి ముథోల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానన్నారు. అనంతరం భైంసా మండలానికి చెందిన 15 మంది వరకు బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సూర్యంరెడ్డి, గౌర శ్రీనివాస్, సదాశివ్, దేవేందర్ రెడ్డి, రాజేశ్, గణేశ్, రాంకుమార్, రమణ రెడ్డి, గంగాధర్, నర్సారెడ్డి, భైంసా మండల నాయకులు ఉన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం

భైంసా, అక్టోబర్ 20 : బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. అందరూ కలిసి సైనికుల్లా శ్రమించి బీఆర్‌ఎస్ సత్తా చూపించాలని కోరారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కృష్ణ, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మురళీగౌడ్, రమేశ్ మాశెట్టివార్, రాజేశ్వర్, దత్తు, వెంకటేశ్, వాసే, జావిద్, భోజరాం, తోట రాము, ఆయా మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

### కార్యకర్తలతో మాటామంతి

భైంసాటౌన్, అక్టోబర్, 20 : పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కార్యకర్తలతో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోపై చర్చించి అభిప్రాయాలను తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని ఇంటింటా తిరుగుతూ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలని సూచించారు.

### బీఆర్‌ఎస్‌లో చేరికలు

భైంసా, అక్టోబర్ 20 : తెలంగాణ ప్రజలు బీఆర్‌ఎస్‌కు మద్దతుగా పార్టీలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ అన్నారు. ముథోల్ నియోజకవర్గంలోని నర్సాపూర్ (జీ) మండలం బూర్గుపల్లికి చెందిన పలువురు ఎమ్మెల్సీ పురాణ సతీశ్, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు 50 మంది వరకు సేవాలాల్ యూత్ సభ్యులు ఈశ్వర్, విక్రమ్, గులాబ్, రాజు, సందీప్, కిరణ్‌తో పాటు సుమారు 50 మంది పార్టీలో చేరారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి

- బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్
- సిరికొండలో కార్యకర్తలతో సమావేశం

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 20 : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని చూసి ఓటు వేసి తనను గెలిపించాలని బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరారు సిరికొండ మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో బోథ్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ జీ నగేశ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్‌కు కార్యకర్తలు పొన్న ఎక్స్ రోడ్డు నుంచి బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. అనంతరం అనిల్ జాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకూ వివరించాలన్నారు. భారీ మెజార్టీతో తనను గెలిపిస్తే సిరికొండ మండలంలో ఉన్న ప్రధాన సమస్య చిక్మన్ ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. అలాగే ఖానాపూర్ బీఆర్‌ఎస్ భూక్యా జాన్సన్ నాయక్‌కి పూర్తి మద్దతు ఇచ్చి మెజార్టీతో గెలిపించాలన్నారు. అదేవిధంగా సిరికొండ మండలానికి చెందిన చంటి భూమన్నతో పాటు 50 మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ నగేశ్, అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నర్మల పెంటన్న, ఉప సర్పంచ్ తోకల చందు, ఎంపీటీసీ పర్వీన్, సుంకిడి సర్పంచ్ రోహిదాస్, సోన్‌పల్లి సర్పంచ్ సూర్యకాంత్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ ఇక్బాల్, గ్రామ రైతుబంధు సమితి అధ్యక్షుడు మల్లారెడ్డి, ఇచ్చోడ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పాండురంగ్, మండల మాజీ కన్వీనర్ మేరాజ్, మాజీ జడ్పీటీసీ కృష్ణకుమార్, ఉప సర్పంచ్ శిరీశ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీలు శివరెడ్డి, గాడ్గె సుభాష్, వెంకటేశ్, మహిళా నాయకురాలు సోంబాయి శాబీర్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు జింక లక్ష్మణ్ పాల్గొన్నారు.